## వరుణ దేవుని కరుణకోసం వరద పాశ నైవేద్యం



2 లో


# సూర్య

దినపత్రిక

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 27 | జూన్ | 2024 | పేజీలు : 8


# వృత్తి ధర్మం పాటించని ఉపాధ్యాయులు!






- బంద్ సాకుతో ప్రభుత్వ బడులు మూసివేత
- బందుకు పిలిపునిచ్చింది విద్యాసంస్థలకా...? లేక పంతుల్లకా...?
- విద్యార్థుల భవితవ్యంపై బాధ్యత లేని పంతుల్లు..!!
- ప్రభుత్వ నిబంధనల, పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులు
- ఏజెన్సీ ప్రాంతంలో ఎప్పుడెప్పుడు సెలవులు వస్తాయని ఎదురుచూస్తున్న పంతుల్లు
- ఉపాధ్యాయుల పనితీరుపై బహిరంగంగా నిలదీసిన మారడం లేదు

2 లో

# విష జ్వరాలతో అల్లాడుతున్న పెద్దంపేట గ్రామం

- పత్తాలేని వైద్యాధికారులు
- పచ్చ కామెర్లు, కాలేయ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులు
- విష జ్వరంతో మహిళ మృతి



మహాదేవపూర్,జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. నెలరోజుల నుండి వృద్ధుల నుండి చిన్నారుల వరకు పచ్చ కామెర్లు మిగతా 2లో..

5 లో



### ములుగు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి అందరూ కలిసికట్టుగా కదలి రావాలి

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### నేడు నీటి సరఫరా బంద్

పోచమ్మ మైదాన్ ప్రాంతంలో ప్రధాన పైపు లైన్‌కు మరమత్తు పనులు 2లో..




## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళలకు విజయవంతమైన చికిత్స

### యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగర్జున మాటూరు

హనుమకొండ జూన్ 26 , మేజర్ న్యూస్ : హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ మహిళలకు విజయవంతమైన చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నాగర్జున మాటూరు తెలిపారు. బుధవారం హనుమకొండ లోని యశోద హాస్పిటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.వరంగల్ జిల్లాకు చెందిన 38 సంవత్సరాల వయసు కలిగిన మహిళ శైలజా డుండి శ్వాస లోపము, కడుపునొప్పి శరీర నొప్పుల లక్షణాలతో మే 9న హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయినట్టు తెలిపారు. అడ్మిట్ తర్వాత హాస్పిటల్ వైద్య సిబ్బంది అనేక వైద్య పరీక్షలో నిర్వహించగా మూత్ర పిండాలు కాలేయము గుండె పని చేయకపోవడం మయొకార్డిటెస్ లాంటి సమస్యలతో మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ కారణంగా ఆమెను వెంటనే వెంటిలేటర్ ప్రోన్ వెంటిలేషన్ యాంటి మైక్రోబియల్స్ సపోర్టివ్ కేర్ ద్వారా చికిత్స ప్రారంభించినట్లు తెలిపారు. యశోద హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెంషనల్ పుల్మనాలోజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్, యశోద హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ మల్టీ డిసిప్లినరీ ట్రీట్మెంట్ విధానానికి నాయకత్వం వహించి వైద్య బృందం వారు నెఫ్రాలజీ హెమటాలజీ కార్డియాలజీ గ్యాస్ 2 ఎంట్రాలజీ సంప్రదింపులతో సహా సరైన సంరక్షణ అందించడమే కాక ఇంట్రా వీణాస్ యాంట్రీ బయోటిక్స్ సహాయక చర్యలను అందించామని వైద్యులు తెలిపారు. డాక్టర్ నాగార్జున మాటూరు మాట్లాడుతూ యశోద హాస్పిటల్ లోని తమ బృందం మల్టీ డిస్ప్లినరీ విధానాన్ని ఉపయోగించి అసాధారణమైన సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. సత్వర సమన్వయంతో కూడిన వైద్య విధానాల యొక్క ప్రాముఖ్యతను ఈ కేసు హై లైట్ చేస్తుంది అన్నారు. బహుశా అవయ వ్రమేయంతో కూడిన స్కబ్ ట్రై పాస్ వంటి వ్యాధుల పట్ల ఆరోగ్య సంరక్షణ నిపుణుల నైపుణ్యత కు ఇది నిదర్శనం అన్నారు. శైలజ చికిత్సకు స్పందించడమే కాక స్థిరమైన స్థితిలో అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాన్ని మందులను వినియోగించి సంపూర్ణ ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది మేనేజర్ ఎస్. నరేష్ అసిస్టెంట్ మేనేజర్ ఏ. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ టౌన్, జూన్ 26, మేజర్ న్యూస్: వరంగల్ దేశాయిపేట ప్రతాప రుద్ర ఫిల్టర్ బెడ్ పరిధి లో ఇటీవల మరమత్తు పనులు పూర్తి చేసి నీరు వదిలిన క్రమం లో బుధవారం పోచమ్మ మైదాన్ ప్రాంతం లో ప్రధాన పైప్ లైన్ కు లీకేజీ ఏర్పడినందున అట్టి మరమత్తు పనులు కొనసాగుతున్నందున నేడు(గురువారం)నీటి సరఫరా ఉండదని, ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాల ప్రజలు సహకరించాలని బల్దియా ఈ ఈ శ్రీనివాస్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భం గా ఫిల్టర్ బెడ్ పరిధి లోని ప్రాంతాలైన దేశాయిపేట, కొత్తవాడ, ఆటో నగర్, పోచమ్మ మైదాన్ ఎల్ బి నగర్, కాశీబుగ్గ, కంటి హాస్పిటల్, ఎం జీ ఎం ఆసుపత్రి ఏరియా, కే ఎం సి , మట్టెవాడ, వరంగల్ చౌరస్తా, బట్టల బజార్, సంతోషి మాతా కాలనీ ఏరియా హంటర్ రోడ్, చార్ బౌలి గోవింద రాజులగుట్ట , క్రిస్టియన్ కాలనీ, లేబర్ కాలనీ, ఎస్ ఆర్ టి ఎనుమాముల,ఆరేపల్లి, కొత్తపేట, గొర్రెకుంట, కీర్తి నగర్, పైడిపల్లి, మొగిలి చర్ల, ధర్మారం ప్రాంతాల్లో ఒక రోజు నీటి సరఫరా ఉండదని ప్రజలు గమనించి సహకరించాలని ఈ ఈ కోరారు.

## వరుణ దేవుని కరుణకోసం వరద పాశ నైవేద్యం

స్టేషన్ ఘనపూర్, జూన్ 26,మేజర్ న్యూస్(సూర్య): వర్షాలు పడాలని కోరుతూ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్, మీదికొండ గ్రామాల మధ్య గల గుట్టల శివారులోని శ్రీ గండి పోతరాజు దేవాలయంలో రాఘవపూర్ గ్రామస్తులు బుధవారం వరద పాశాన్ని నైవేద్యంగా సమర్పిం చారు. ఈ సందర్భంగా యువకులు రైతులు పిల్లలతో గుట్టల మధ్యలో ఉన్నటువంటి పచ్చని చెట్ల మధ్య వరుణ దేవుని కరుణ కోసం వరద పాశం దేవుడికి నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు చేసిసామూహిక వనభోజనాలు చేశారు. గత 30 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా వస్తున్న ఈ కార్యక్రమాన్ని ఈ సంవత్సరం కూడా నిర్వహించడం జరుగిందని గ్రామస్తులు తెలిపారు.ఇందులో భాగంగా గుట్టపైన ఉన్న బండను శుభ్రం చేసి ఆ బండపై వరద పాశాన్ని పెట్టి ఒక్కొక్కరుగా రైతులు, పిల్లలు, యువకులు నాలుకతో నాకి తినడంతో వర్షాలు పడతాయనే నమ్మకంతో ఇలా చేస్తున్నామన్నారు. గతంలో ఇలా చేయడం వల్ల వర్షాలు పడ్డాయని ఈ సంవత్సరం పోతరాజుకు మొక్కులు సమర్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు ఆకుల రాజు, రాజేందర్, కుక్కల రాజు, శ్రీహరి, రాజు, అశోక్, మహేష్ , మల్లయ్య, విద్యాసాగర్, మల్లేశం, కర్ణాకర్ హరీష్, ప్రసాద్ పాల్గొన్నారు.

# వృత్తి ధర్మం పాటించని ఉపాధ్యాయులు..!

బయ్యారం జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య): బయ్యారం మండల కేంద్రంలో, మరియు జిల్లా పరిధిలో ఎక్కడ లేని విధంగా ఏజెన్సీ ప్రాంతలైన కస్తూరినగరం, జగత్రావు పేట, బోటి తండ, అల్లి గూడెం గ్రామల ప్రభుత్వ పాఠశాలను బందు సాకుగా చేసుకొని సుమారు ఐదు ఆరు ప్రభుత్వ పాఠశాలలు మూసి ఉపాధ్యాయులు ఇంటి బాట పట్టారు. ఏబీవీబీ విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చింది పాఠశాలల సమస్యల పైన లేక విద్యార్థులను ఇంటికి పంపించి ఉపాధ్యాయులు కాలక్షేపం చేయడానికా అని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వాస్తవంగా ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తు పై ఎటువంటి ఆలోచన లేకుండా ఇలాంటి బంద్ పిలుపులతో ఎప్పుడేప్పుడు సెలవులు వస్తాయా..! ఎప్పుడు పాఠశాల నుంచి బయటపడి తమ తమ కార్యకలాపాలు, ప్రవేట్ వ్యాపారాలు నిర్వహించుకుందామని ఆసక్తిగా ఎదురు చూస్తారని, అంతే కాదు గతంలో అనేకసార్లు పాఠశాలలకు ఉదయం ఒక గంట ఆలస్యంగా రావడం సాయంత్రం గంట ముందే ఇంటి బాట పట్టడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించకపోలేదని క్రీడాల్లో నైపుణ్యాలు నేర్పించకపోవడం వంటివి చేస్తూ వారి ఇష్టానుసారంగా వ్యవహరించే






ఉపాధ్యాయులను గ్రామస్తులు బహిరంగంగానే నిలదీసిన వారి తీరు మాత్రం మారడం లేదని విమర్శిస్తున్నారు. నెల రాగానే లక్షల్లో జీతాలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్,ప్రవేట్ చిట్టి దందా, పలు రకాల వ్యాపారాల్లో పెట్టుబడులు పెడుతూ కోట్లల్లో సంపాదిస్తూ విద్యార్థుల జీవితాలను చిన్న భిన్నం చేస్తున్నారని విద్యార్థిని తల్లిదండ్రులు స్థానికులు బహిరంగంగానే అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో పుట్టిన మా పిల్లలు కార్పొరేట్ శక్తులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని ఒకే ఒక సదుద్దేశంతో మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తుంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉపాధ్యాయులపై పెట్టుకున్న నమ్మకం సన్నగిల్లుతుంటే విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల నుండి కార్పొరేట్ పాఠశాలలో చేర్పించే అవకాశాలు లేకపోలేదని ఇప్పటికైనా ఈ ఉపాధ్యాయుల పనితీరు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక చిన్నచితిక కూలి పనులు చేసుకుంటూ బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము కాయకష్టం చేసి మా బిడ్డలు కష్టం చేస్తూ ఉంటే భవిష్యత్తులో అత్యధిక శాతం నిరుద్యోగ రేటు పెరిగే అవకాశం ఉందని పలువురు విద్యావంతులు అభిప్రాయపడ్డారు

# విష జ్వరాలతో అల్లాడుతున్న పెద్దంపేట గ్రామం

మొదటి పేజీ తరువాయి..

కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు.15 రోజుల వ్యవధిలోనే కళ్యాణి అనే మహిళ విష జ్వరంతో మృత్యువాత పడడంతో ఆమె ముగ్గురు పిల్లలు రోడ్డున పడ్డారు. పల్లె వాసులు జాండీస్, లివర్ వాపు వ్యాధి తో బాధపడుతున్నప్పటికీ వైద్య అధికారులు మాత్రం పత్తా లేకుండా పోయారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చేసేదేమీ లేక గ్రామస్తులు తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ప్రైవేట్ ఆసుపత్రి, ఆర్ఎంపీ వైద్యులను, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పటివరకు సుమారు 20 మంది చిన్నారులు జాండిస్, కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. మరికొందరు చిన్నారులు పట్టణాలలోని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. వైద్యం కోసం వెళ్ళిన వారిని పరీక్షలు నిర్వహించగా నీటి సమస్య వల్లనే గ్రామంలో కాలేయ, జాండీస్ సమస్యలు తలెత్తుతున్నాయని వైద్యులు చెప్పడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురియయ్యారు.

### పెద్దంపేటకు కన్నెత్తి చూడని అధికారులు

నీటి సమస్యతో రోగాల బారిన పడుతుంటే ఏ ఒక్క శాఖకు చెందిన అధికారి గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ప్రాణాలు పోతున్నప్పటికీ కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు గ్రామంలో గోవు దయాకర్, అక్షయ, అగ్ని, అరవింద్, జనగామ ప్రదీప్, జనగామ సందీప్ , జనగామ



సాత్విక్, జనగామ సడవలి, గోగు వెన్నెల, జనగాం సంపత్, అనే చిన్నారులు లివర్ వాపు, జాండీస్ వ్యాధితో బాధపడుతున్నారు. జనగామ సడవలి అనే బాలుడు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా మరికొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు, ఇందులో 10 నుండి 15 సంవత్సరాలలోపు చిన్నారులే ఉండడం విశేషం. బుధవారం ఉదయం పెద్దంపేట గ్రామస్తులు ఈ సమస్యపై మీడియాకు తెలపడంతో మీడియా గ్రామానికి చేరుకుంది. పెద్దంపేట గ్రామానికి చేరుకున్న మీడియా సమస్యలపై ఆరా తీసి జిల్లా అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారులు హుటాహుటిన పెద్దంపేట గ్రామానికి చేరుకొని వైద్యం అందించినట్టు నటించారని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఇన్ని రోజులు కనీసం గ్రామానికి తలెత్తి చూడని డాక్టర్లు మీడియా గ్రామానికి సందర్శించగానే వైద్య అధికారుల బృందం గ్రామానికి చేరుకోవటం పట్ల గ్రామస్తులు అవాక్కయ్యారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని, గ్రామంలో రోగాల బారిన పడుతున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, నీటి సమస్య తో ప్రాణాంతక వ్యాధులు వస్తుండడంతో నీటి పరీక్షలు నిర్వహించి శాశ్వతంగా గ్రామంలో విష జ్వరాలు విజృంభించకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.





### కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



కేసముద్రం, జూన్ 26, మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం కేసముద్రం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం ఏ విధంగా చెడిపోతుందో దానివల్ల సమాజంలోని వ్యక్తులు సంఘ విద్రోహ శక్తులుగా మారే అవకాశం ఉందని అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాలైన డ్రగ్స్, గంజాయి,గుట్కా,సిగరెట్ మద్యపానం జోలికి వెళ్ళకూడదని,అలాగే విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మాదక ద్రవ్యాల గురించి వివరించి వారిని సైతం చెడు వ్యసనాలకు దూరం చేయాలని సూచించారు. అందరం కలిసి కేసముద్రం ను డ్రగ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దాలని హెచ్ఎం. రాజు కోరారు.ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహ రెడ్డి,కుమార స్వామి,కృష్ణవేణి, మధు, యాదగిరి, శ్రీనివాస్, ముదిగిరి సదయ్య,సురేష్, బొల్లెద్దు చందర్, లక్ష్మి కుమారి, శ్రీవిద్య, సత్య నారాయణ, పి.డి.కొమ్ము రాజేందర్, నిజామియా, నాగయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు



తొర్రూరు.జూన్ 26.మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచ ,మాదక ద్రవ్యముల నిరోధక,దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ.హెచ్.ఎస్. అమ్మాపురం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు, గ్రామ, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు గారి, అధ్యక్షతన ,గ్రామంలోని ప్రజల కు చైతన్య పరచడానికి,మాదకద్రవముల బూచి నుండి కాపాడడానికి,విద్యార్థుల,చేత,ర్యాలీ,నిర్వహించడం జరిగింది. ఈ,కార్యక్రమంలో,ఉపాధ్యాయులు వీరన్న మంజుల ,రాజా.బేగం నాగమల్లయ్య, గౌసియా తస్లీమా సారయ్య సునీత రాణి లక్ష్మయ్య నాగరాజు విజయ మరియు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



చెన్నారావుపేట జూన్ 26 (సూర్య మేజర్ న్యూస్): నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ను కోనాపురం ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఎర్ర మమత శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. బుధవారం పాఠశాలలో ఆయనను శాలువాతో సన్మానించి పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంజనేయులు, రాజేందర్, సుభాష్, మహమ్మద్ ఆజం, పంచాయతీ కార్యదర్శి రాజు, ఎడ్ల నారాయణరెడ్డి, ఎర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి




### బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయొద్దు

### ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై భారం

### వీరగోని శంకరయ్య ,సీపీఐ పార్టీ వరంగల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్

గీసుగొండ జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య) నిత్యావసర ధరలు తగ్గించి సామాన్య ప్రజలపై భారం పడకుండా చూడాలని,బొగ్గు గనులు ప్రైవేటీకరణ చేయొద్దని సీపీఐ వరంగల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వీరగొని శంకరయ్య డిమాండ్ చేశారు.సిపిఐ పార్టీ గీసుగొండ మండల సమితి ఆధ్వర్యంలో తోట చంద్రకళ అధ్యక్షతన వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారి పై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వీరగోని శంకరయ్య మాట్లాడుతూ సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల నుండి పెట్రోల్,డీజిల్ ధరలు అనేకసార్లు పెంచడం వలన నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని,ధరల పెరుగుదల తో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని,పేద ప్రజలు భారతదేశంలో సరియైన పనులు లేక బ్రతకటానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అధికారం లోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధపడుతుందని,దీనివలన కరెంటు చార్జీల ధరలు పెరిగి సామాన్యప్రజల పై అధిక భారం పడి బ్రతకడానికి ఇబ్బందులుఏర్పడుతాయని అన్నారు. వెంటనే




ధరలు తగ్గించి బొగ్గు గనుల ప్రైవేటీకరణ అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి వీరగొని శ్రీధర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం గీసగొండ మండల కార్యదర్శి చుక్క మొగిలి,కంచు లత,ముకిడే పద్మ, పకిడే సుజాత,మేకల సారక్క,సుంకు బిక్షపతి,చుక్క శోభ,జంగిల్, హేమలత,గౌరిశెట్టి కోమల,ఇండ్ల శిరీష ,కూరపాటి అన్నపూర్ణ,పాక స్వరూప పాల్గొన్నారు



## శ్రవణ్ శాస్త్రి సేవలు ప్రశంసనీయం

### అవార్డు గ్రహీతను సన్మానించిన గౌతమి హై స్కూల్ యాజమాన్యం

నెక్కొండ , జూన్ 26,మేజర్ న్యూస్ (సూర్య): ఆధ్యాత్మిక ,వేద జ్యోతిష రంగాలలో నెక్కొండ కు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ,ప్రిన్సిపల్ కల్పనలు అన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ పేరెంట్, ఆత్మీయ మిత్రుడు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో జరిగిన వేద జ్యోతిష్య సమ్మేళనంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ ఆనంతుల కల్పన అధ్యక్షతన పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ అనంతల మురళీధర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ లో పీజీ పూర్తి చేసిన శ్రవణ్ రెండు దశాబ్దాలుగా వేదిక్ ఆస్ట్రాలజీలో పరిశీలనలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఢిల్లీ వేదికగా పాఠశాల పేరెంటైన శ్రవణ్ అవార్డు అందుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రవణ్ శాస్త్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### శ్రీ వేంకటేశ్వర ఆలయంలో...

## అంగరంగ వైభవంగా ముగిసిన సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములు



కేసముద్రం,జూన్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, అమీనాపురం గ్రామంలోని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 23న ప్రారంభమైన సప్తమ వార్షిక బ్రహ్మోత్సవములు బుధవారంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. ఆలయంలో బుధవారం ఉదయం 9.00 గంటల నుండి యాగశాలలో నిత్య విధి హోమములు,10.00 గంటలకు మహా పూర్ణాహుతి , నవకలశ స్నపనము, చక్రస్నానము, సాయంత్రం 6:00 గంటల నుండి దేవత ఉద్వాసన, ద్వాదశ ఆరాధనలు, సప్తా వరణము ,ధ్వజపట అవరోహణము, మహా దాశీర్వచనము, రుత్విక్ సన్మానము, ఏకాంత సేవ, ఉత్సవ సమాప్తి చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ బాధ్యులు ఓలం రాజేశ్వరరావు,బచ్చు పరమేశ్వర్,అంబటి మహేందర్ రెడ్డి,కొయగూరి యాకూబ్ రెడ్డి,చీకటి వెంకట్రాం నరసయ్య, ఓలం కృష్ణుడు, చిదురాల వసంతరావు, బాణాల నాగరాజు, శ్రీరాం సంతోష్ తోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మత్తు పదార్థాల విక్రయం, రవాణా చేయడం చట్ట వ్యతిరేకం: ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య :యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాన్గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలిని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాల కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్




శర్మ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా



కృంగిపోతానికి, నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షిణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం మత్తు పదార్థాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా




ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్ల తదితర తినుబందారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీస్ శాఖ తరపున నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తూనే ఉన్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలుపై అవగాహన కలిగి వుండాలనీ ఎక్కడైన గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

---

### మాదక ద్రవ్యాల, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

వరంగల్ టౌన్, జూన్ 26 మేజర్ న్యూస్: మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్టీవో కార్యాలయం వద్ద గల జ్యోతి భా పూలే తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల నుండి ప్రారంభించిన ర్యాలీను అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవీందర్ లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రగ్ దుర్వినియోగం , అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడతామని ఉద్యోగులు, ప్రజలు, యువకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జ్యోతి భా పూలే , తెలంగాణ బిసి బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల







ఆవరణలో ' సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి' అనే అంశం పై ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు, ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాలు ఆరోగ్యం పై ప్రభావం చూపించి, మనిషి ఆలోచన శక్తిని నాశనం చేస్తాయని, ఆ ప్రభావంలో మనిషి విచక్షణ కోల్పోయి పలు నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కారణమవుతారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఏ ఆశయంతోనైతే మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల వర్గాలను ఉన్నత స్థాయిలో నిలపాలని ఆశించారో, ఆ విధంగా చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి సమాజంలో కూడా చైతన్యం కల్పించాలని కోరారు. ఆయుస్సును హరించే ఇటువంటి దురలవాట్లుకు దూరంగా ఉంటూ, మాదక ద్రవ్య రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా చదువుపై దృష్టిసారించి తల్లిదండ్రుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని కలెక్టర్ కోరారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూదేశ భవిష్యత్తు నిర్ణయించేది విద్యార్థులేనని, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎవరైనా చెడు ఆలవాట్లకు బానిసలైతే సంబంధిత అధికారుల దృష్టికి ఖచ్చితంగా తీసుకువెళ్లాలన్నారు. డిసిపి రవీందర్ మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు తీసుకోవడం కానీ, వాటిని రవాణా చేయడం కానీ నేరమని, అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి హైమావతి, మామునుర్ ఏసిపి తిరుపతి రావు, టాస్కోఫోర్స్ సి ఐ రాజు, జ్యోతిభా పూలే పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ములుగు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడానికి

# అందరూ కలిసికట్టుగా కదలి రావాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల యువత జీవితాన్ని కోల్పోతుంది**

**డ్రగ్స్ దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహణ**

ములుగు, సూర్యప్రతినిధి జూన్ 26 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో అందరి సహకారం అవసరమని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. బుధవారం ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఏర్పాటు చేసిన ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, జిల్లా ఎస్.పి. శభరిష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఏఎస్ పి మహేష్ బాబా సాహెబ్ గీతే, లతో కలిసి ఊపి ప్రారంభించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలియజేస్తూ, డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో అధికారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.పి.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను ఈ సందర్భంగా వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాల గురించి చెడు వ్యసనాల గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల తమ తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ప్రేమ ఆప్యాయత నమ్మకమును మనం ఎప్పటికీ నిలబెట్టుకో వాలని విద్యార్థులకు తెలియజేశారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు వారి జీవితాన్ని నాశనం చేసుకుంటూ ఉన్నారని విద్యార్థులకు ఇంకా ఎంతో భవిష్యత్తు ఉందని జీవితంలో వారు ఉన్నత శిఖరాలను అవరోధించాలని జీవితంలో అన్ని రంగాలలో ముందంజలో సాగాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు తమను తాము కాపాడుకుంటూ తమ చుట్టుపక్కల వారి జీవితాలను కూడా నిలబెట్టాలని తెలిపారు. మాధక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులలో, ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. డ్రగ్స్ ను అరికట్టడంలో ప్రభుత్వానికి మనమంతా బాధ్యత గల పౌరులుగా పూర్తి స్థాయిలో సహకారం అందజేయాలని అన్నారు. మనిషి జీవితంలో 15 నుండి 35 సంవత్సరాల లోపు వయసు చాలా ముఖ్యమైనదని, జీవితాన్ని మలుచుకునే ఈ వయసులో మాదకద్రవ్యాలకు బానిస కావటం వల్ల జీవితం నాశనం అవుతుందని అన్నారు. ఆలోచన మందగించే ఏదైనా విషంతో సమానమని, అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో యువత మాదకద్రవ్యాలకు అలవాటు కావద్దని, ఒకవేళ వాటికి బానిస అవుతే జీవితానికి అర్థమే ఉండదని అన్నారు. యువత కుటుంబానికి అండగా నిలబడాలని కోరారు. జిల్లాలో మత్తుమందులు అన్నవి కనపడకూడదని చెప్పారు. ఇందుకుగానుఅన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తీరికలేని జీవితంలో తమ పిల్లలు ఏం చేస్తున్నారు ఎక్కడ తిరుగుతున్నారనే విషయాలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపడం లేదని, దీంతో కొన్ని మాధ్యమాల ద్వారా పిల్లలు చెడు వైపుకు వెళ్తూ మత్తుకు బానిస అవుతున్నారని, పిల్లలు ఏం చేస్తున్నారో రోజువారి పరిశీలన చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందని గుర్తు చేశారు. పిల్లలు మత్తుకు బానిస కాకుండా మొదట తల్లిదండ్రుల్లో అవగాహనరావాలని అన్నారు. పర్యవేక్షణచేయకపోవడం వల్లే పిల్లలు చెడు వైపు చూస్తున్నారని అన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి మనం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు వివరించాలని, మనకు తెలిసిన వారిలో ఎవరైనా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శభరిష్ మాట్లాడుతూ ఎక్కడైతే గంజాయి సరఫరా ఉంటుందో దానిపై ఫోకస్ పెట్టాలని స్కూల్ మరియు కాలేజీలలో ఎవరైతే మత్తు పదార్థాలకు అలవాటు పడి బానిసలు అవుతున్నారో అలాంటి వారిని గుర్తించి అధికారులకు తెలియజేయాలని అన్నారు. జీవితంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్య పదార్థాలకు అలవాటు పడినవారు తప్పకుండా దొరుకుతరని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని జైలు పాలు అవుతారని అంతేకాకుండా వారు కోల్పోయిన జీవితాన్ని తిరిగిరాదని, శరీరంలో అన్ని అవయవాలు పాడై పోతుందని అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మదకద్రవ్యాల అమ్మకం, రవాణా, వాటి మూలాలు ఎక్కడున్నాయనే వాటి పైన ఉక్కు పాదం మోపుతామన్నారు. మాదకద్రవ్యాలు అనేవి పెద్ద ట్రాప్ అని, వాటికోసం యువత ప్రయత్నించకూడదని అన్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసిన వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని, మాదకద్రవ్యాలు అమ్మిన, సప్లై చేసిన ఆరు నెలల నుంచి సంవత్సరం వరకు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. చదువుకునే యువత మత్తుకు బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సదానందం, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణ లత లెనిన, డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## పంట వివరాలు పరిశీలన కోసం జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు



నర్సింహులపేటజూన్ 26 సూర్య మేజర్ న్యూస్: పంట వివరాల పరిశీల కోసం వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు. బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామం రెవెన్యూ శివారులోని పంటల వివరాల నమోదు పరిశీలన కోసం వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము ఈ వానాకాలం ప్రత్తి మరియు పెసర పంటల వివరాల నమోదు కార్యక్రమం మొదలుపెట్టాలని సూచించడం జరిగింది. ప్రతి రైతు పంటల వివరాలు నమోదు కోవడం ద్వారా పంట దిగుబడులు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.కావున ప్రతి రైతు సోదరులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్, ఏ ఈ ఓ లు రామకృష్ణ, కరిష్మాతదితరులు రైతులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడొద్దు

**ఎంజెపి ప్రిన్సిపాల్ మల్లయ్య**

కమలాపూర్ జూన్ 26 మేజర్ న్యూస్ : కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో ఎన్. సి సి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మల్లయ్య మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. యువత మాదక దవ్యాలకు అలవాటు పడి ఆరోగ్యంతో పాటు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడినవారు విచక్షణ కోల్పోయి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిల్లో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారి ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రజిత, డిప్యూటీ వార్డెన్ రమేష్, ఏఎన్ఓ విజయ్, ఉపాధ్యాయులు రవి, పీటీలు ఒస్కుల నాగరాజు, పాక వెంకటేష్, పబ్బు అశోక్, శ్రావణ్, ఈ వెంకటేష్, సిహెచ్ నాగరాజు, చిరంజీవి, కె. సతీష్, డి. బిక్షపతి, వి సతీష్, ఎస్ నాగారాజు, జక్కు బిక్షపతి, అబ్దుల్ రషీద్, చంటి, మల్లేశం, మోహన్, అజీమ్, భారతి, స్రవంతి, విజయ, మమత తదితరులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శం



జనగామ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆదర్శమని, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా యువత చైతన్యంతో పని చేయాలని పలువురు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రమైన జనగాం మండలం గానుగు పహాడ్ గ్రామలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ దాత బండిరాజుల తిరుపతమ్మ శంకరయ్యలతో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని అందించిన వారిని ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు కంపాక్స్ బాక్స్‌ల పంపిణీ



పరకాల రూరల్ జూన్ 26 మేజర్ న్యూస్: నడికూడ మండలం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన కొమురవెల్లి ముక్తేశ్వర్ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల ను మరి యు కంపాక్స్ బాక్సులను పంపిణీ చేయడం జరిగింది. ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలీత శ్రీహరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మచ్చ రవీందర్, సాంబయ్య, ముక్తేశ్వర్ కుటుంబ సభ్యులు సదానందం ప్రకాశం సదానందం, వీరయ్య మరియు శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట జూన్ 26 (సూర్య మేజర్ న్యూస్): నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ వరంగల్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు అండగా నిలబడ్డ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలన్నారు. పలు పార్టీలు మారే నాయకులకు విలువ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారిని అధిష్టానం గుర్తించాలన్నారు. ఇప్పటివరకు నర్సంపేట నియోజకవర్గానికి మంత్రి పదవి వరించలేదని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మంత్రి పదవి వెంటనే ప్రకటించాలన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### వైద్యాధికారి జ్యోతి

ఖానాపూరం జూన్ 26,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూన్ 26 న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్విని యోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించబడుతుంది అందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమంజరిగింది. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు వ్యసనపరులు కావద్దు జీవితాన్ని బలి చేయవద్దని కోరారు . ముఖ్యంగా టీనేజ్ పిల్లలు విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగంపై ఆకర్షితుల అయ్యే అవకాశం ఉంటుం దని వాటికి దూరంగా ఉండాలని కోరారు. అందరికీ డ్రగ్స్ దుష్ప్రభావాల గురించి తెలియజేయాలని కోరారు.మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం, ఏకాగ్రత, వ్యక్తిత్వం ,జీవితం ధ్వంసం అవుతుందని తెలియజేశారు.మత్తు పదార్థాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ సునీత ,హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి ఏఎన్ఎంలు సునీత ,ప్రతిభ భార్గవి మరియు ఆశా లు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో రెవెన్యూ ఉద్యోగుల నిరసన



చెన్నారావుపేట జూన్ 26 (సూర్య మేజర్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లాలో బాలానగర్ మండల గిర్దావర్ వెంకట్ రెడ్డి ఈ నెల 23న తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ ఫైల్స్ త్వరిత గతిన పూర్తి చేసేందుకు విశ్రాంత నాయబ్ తహసీల్దార్ సహాయంతో ఫైల్స్ తయారు చేస్తుండగా శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి జడ్చర్ల ఆకస్మికంగా కార్యాలయంలో చొరబడి గిర్దావర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అంతటితో ఆగకుండా సస్పెండ్ చేయించారు. దినికి నిరసనగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) సంఘం తరపున చెన్నారావుపేట తహసిల్దార్ కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు రెండవ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి, మండల గిర్దావర్ చెన్నమల్ల స్వామి, జూనియర్ అసిస్టెంట్స్ రాజు, శోభ, రికార్డు అసిస్టెంట్స్ శివకోటి, శ్రీను, శీలం రాజు, నర్సింహ స్వామి, అటెండర్స్, నర్సయ్య, డి. నర్సయ్య, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరు పంచాయతీలో దోమల మందు పిచికారి



వాజేడు జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని చెరుకూరు పంచాయతీ పరిధిలోగల గ్రామాలలో వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్త చర్యగా శ్రీరామ్ నగర్ ములకలపల్లి గ్రామాలలో దోమల మందు పిచికారి చేశారు పేరూరు వైద్యాధికారి ఆదేశాల మేరకు ముందస్తుగానే దోమల మందు పిచికారి చేస్తున్నట్లు హెల్త్ అసిస్టెంట్ తెలియజేశారు వర్షాకాలం ప్రారంభం కావడంతో గ్రామాలలో వ్యాధులు ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రతి ఇంటిలోని చుట్టుపక్కలకు పరిసర ప్రాంతాలలో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి నవీన్ హెల్త్ అసిస్టెంట్ ఆశ వర్కర్ లతా వసంత లక్ష్మి పాల్గొన్నారు

## చేయూత పథకంలో పెన్షన్లు పెంచాలని వినతి



జనగామ జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య : దివ్యాంగులకు చేయూత పథకంలో ఇచ్చే పెన్షన్ల పెంపుతో పాటు దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం ప్రతినిధులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాగిడి వేణుకు వినతిపత్రాన్ని అందించారు.బుధవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన అభయహస్తం హామీల్లో దివ్యాంగులకు హామీలు అమలు చేయాలని కోరారు.

## శ్రవణ్ శాస్త్రి సేవలు ప్రశంసనీయం

### అవార్డు గ్రహీతను సన్మానించిన గౌతమి హై స్కూల్ యాజమాన్యం




నెక్కొండ ,జూన్ 26: ఆధ్యాత్మిక ,వేద జ్యోతిష రంగాలలో నెక్కొండ కు చెందిన బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గౌత మి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ,ప్రిన్సిపల్ కల్పనలు అన్నారు. ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, గౌతమి విద్యానికేతన్ హై స్కూల్ పేరెంట్, ఆత్మీయ మిత్రుడు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రో ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో జరిగినఛ పేద జ్యోతిష్య సమ్మేళనంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్స లెన్స్ అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ ఆనంతుల కల్పన అధ్యక్ష తన పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కరస్పాండెంట్ అనంతల మురళీధర్ మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాల యంలో ప్రొఫెషనల్ ఆస్ట్రాలజీ లో పీజీ పూర్తి చేసిన శ్రవణ్ రెండు దశాబ్దాలు గా వేదిక్ ఆస్ట్రాలజీలో పరిశీలనలు చేస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తుండటం ప్రశంసనీయమన్నారు. ఢిల్లీ వేదికగా పాఠశాల పేరంట్యైన శ్రవణ్ అవార్డు అందుకోవడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, వారి సేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రవణ్ శాస్త్రికి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు

**గోదావరి ముప్పు గ్రామాలపై ప్రత్యేక దృష్టి**

**సొంత వైద్యం వద్దు... వసతి గృహాల్లో వైద్యశిబిరాలు**

**దోమలతో అప్రమత్తంగా ఉండాలి**

**అవగాహన కార్యక్రమాల ద్వారానే**

**గణనీయంగా వ్యాధులు తగ్గాయి**



వెంకటాపురం నూగూరు జూన్ 26 సూర్య మేజర్ న్యూస్ : వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టామని ఏదిరా డాక్టర్ భవ్య శ్రీ తెలిపారు. దోమలతో డెంగీ, గన్యా, మలేరియా, బోదకాలు (ఫైలేరియా) వ్యాధులు, కలుషిత నీరు కారణంగా డయేరియా, టైఫాయిడ్, ఫ్లూ వ్యాధులు సోకుతాయని పేర్కొన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా కార్యాచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సీజనల్ వ్యాధులపై ఇతర శాఖల సమన్వయంతో వర్షాకాలం సీజన్ లో ముందుకు సాగుతామని తెలిపారు .




### గోదావరి ముప్పు గ్రామాలపై ప్రత్యేక దృష్టి

గోదావరి వరదలకు నీట మునిగే గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ప్రజలను అప్రమత్తంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నాం. నీరు కలుషితం కాకుండా కాచిన నీరు తాగేలా సూచనలు చేస్తున్నాం. దోమల నివారణకు దశల వారీగా ఫాగింగ్ చేస్తున్నారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తున్నాం. గతంలో వ్యాధులు ఎక్కువగా ప్రబలిన గ్రామాలలో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా అటవీ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఎప్పటికప్పుడు వైద్య సేవలను మెరుగుపరుస్తున్నామని డాక్టర్ భవ్య శ్రీ వెల్లడించారు

### సొంత వైద్యం వద్దు

కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకుతాయి. వీటి బారిన పడ్డవారికి జ్వరం, వాంతులు, విరేచనాలు ఉంటాయి. కీటక జనిత వ్యాధులు డెంగీ, గన్యా, మలేరియాతో ఎక్కువగా జ్వరం రావడం లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. ఏమాత్రం జ్వరం లక్షణాలు, నీరసంగా ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలి. వ్యాధి తీవ్రత తక్కువ ఉన్న సమయంలో వైద్యులు సూచించిన ఔషధాలతో తక్కువ సమయంలోనే పూర్తిగా కోలుకునేందుకు ఆస్కారం ఉంటుంది. సొంతంగా మాత్రలు వేసుకుని వ్యాధి ముదిరేంత వరకు తాత్సారం చేయొద్దు.తేలికపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయొద్దని వైద్యుల సలహాలు, సూచనల మేరకు మందులు వాడుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కొంతమందికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించి, మందులు ఇచ్చామన్నారు. ఇంటింటికి వెళ్లి గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితులపై సిబ్బంది సర్వే చేశారని తెలిపారు.

### వసతి గృహాల్లో వైద్యశిబిరాలు

విద్యార్థులు సమూహంగా ఉండే వసతి గృహాలు, పాఠశాలలు సీజనల్ వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అక్కడ రోగాలకు కారణమయ్యే వాటిపై తగు సూచనలు చేశాం. వంటశాల శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, కలుషితం నీరు లేకుండా చూసుకోవడం, వంట చేసే వారు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించాం. వ్యాధులు ఎక్కువగా ఉన్న వసతి గృహాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మాత్రలు అందజేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు

### దోమలతో అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలంలో దోమలు అధికశాతం ఇంటి పరిసర ప్రాంతాల్లోనే ఉంటాయి. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇళ్లల్లోని ఎయిర్ కూలర్లో ఉండే నీటిలో, ఫ్లవర్వాజులు, ఆక్వేరియం వద్ద పట్టణదోమలు ఉంటాయి. నిలిచిన నీళ్లు, నీటి మడుగులు, ఫ్లవర్వాజ్,



ట్యూబ్బూర్లు, మూతలు ట్యాంకుల్లో ఈదోమ తన స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంది. పలురకాల దోమలు దాడి చేయడం వల్ల ఈ సీజన్లో ప్రధానంగా మలేరియా, డెంగీ, కలరా, వంటి వాధ్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

### అవగాహన కార్యక్రమాల ద్వారానే గణనీయంగా వ్యాధులు తగ్గాయి .

ఒకప్పుడు వానాకాలం వచ్చిందంటే గిరిజన ప్రాంతాలు, మారుమూల ఆవాసాల్లోని ప్రజానీకం సీజనల్ వ్యాధులతో అల్లాడిపోయేవారు. రోజులకు రోజులు మంచం పట్టే పరిస్థితులుండేవి. పెద్దసంఖ్యలో క్యాంపులు ఏర్పాటుచేసి వైద్యం అందించాల్సి వచ్చేది. ప్రస్తుతం పరిస్థితులు గతంలో మాదిరిగా లేవు. ప్రభుత్వ వైద్యం పల్లె ప్రజలకు చేరువైంది. వైద్య సిబ్బందే ఇంటింటికి వెళ్లి మందులను అందజేస్తున్నారు. అనేక కార్యక్రమాల అమలుతో పారిశుధ్యం మెరుగుపడింది. జబ్బులు సైతం తగ్గుముఖం పట్టాయి. గతంతో పోలిస్తే మలేరియా, డెంగీ, డయేరియా వంటి కేసులు గణనీయంగా తగ్గాయి. ఎక్కడైనా ఒకటీ రెండు కేసులు నమోదుకాగానే ఆప్రాంతంపై ప్రత్యేక దృష్టిపెట్టి వ్యాధుల నివారణకు చర్యలు చేపడతాం. అసరమైతే ప్రత్యేక క్యాంపులు కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



# మాధక ద్రవ్యాలకు అలవాటు పడడం దేశ భవిష్యత్తుకే ప్రమాదం

## న్యాయ సేవాధికారి సంస్థ మండల చైర్మన్, తొర్రూరు కోర్టు న్యాయమూర్తి మట్ట సరిత

తొర్రూరు జూన్ 26 మేజర్ న్యూస్ (సూర్య): నేటి, యువత, మాదకద్ర వ్యాలకు అలవాటు పడితే దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని, న్యాయసే వధికారి, సంస్థ,తొర్రూరు ,మండల చైర్మన్, తొర్రూరు,కోర్టు,న్యాయమూర్తి మట్ట .సరిత, అన్నారు. బుధవారం ప్రపంచ మాధక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తొరూర్ పట్టణ కేంద్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,,ఉద్యాయులచే నిర్వహించిన మా నవహారం,అనంతరం స్థానిక డివిజన్ కేంద్రంలోని,జెడ్పి.హెచ్ఎస్, .ప్రభుత్వ ,పాఠశాలలో,నిర్వహించిన,న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య, అతిథిగా ,హాజరైన మట్ట. సరిత,, అందరితో ,ప్రతిజ్ఞ, చేపించి ,గంజాయి, మద్యం, సిగరెట్ వంటి తదితర,డ్రగ్స్ ,ను,తీసుకోవడం ,సరఫరా, చేయడా, వలన,కలిగే,దుష్ప్రయోజనాలు,,చట్ట,పరమైన చర్యలు వంటి వాటి,గురించి వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని తమ ఇంట్లోని వారు మాదక ద్రవ్యాలకు, అలవాటు పడితే వాటి గురించి,కలిగే,దుష్ప్రయోజనాల గురించి





కూడా వివరించాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. విద్యార్థినీ విద్యార్థులు కూడా ఎలాంటి,చెడు,అలవాట్లకు బానిసలు కావద్దని తమ,జీవి తం ,భవిష్యత్తులో,ఎలాంటి,అవకతవకలు జరగకుండా సరైన మార్గాన్ని, ఎంచుకొని ఆ దిశగా సరైన,విద్యను,అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరో హించేలా తమ ప్రణాళికను,రూపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో బార్ అసోసియేషన్,ప్రెసిడెంట్ ప్రవీణ్ రాజు, మండల విద్యాశాఖ అధికారి రాములు, ఎం.ఎన్.ఓ .మహంకాళి. బుచ్చయ్య, జనరల్ సెక్రటరీ బార్ ఘనపురం రామకృష్ణ,,జడ్.పి.హెచ్.ఎస్,ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారా యణ, ఏపీపీ గణేష్ ఆనంద్, న్యాయవాదులు వెంకన్న, నాగరాజు, కుమార్, వెంకటేశ్వర్లు, ఎస్సై రాంజీ నాయక్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది వెల్తూరి మల్లేశం, మిట్టకొల. కల్పన,వివిధ,పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయిని,,ఉపాధ్యాలు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

కేసముద్రం,జూన్ 26, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, అమీనాపురం గ్రామంలోని శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయంలో నిర్వహించిన వేడుకలకు మహబూబా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను పూలమాలలతో సత్కరించి,ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ... శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,బచ్చు పరమేశ్వర్, కృష్ణమూర్తి, కూన భద్రాద్రి, కందుల సంజీవ, కత్తుల ఎలేందర్, ధరావత్ బాలు నాయక్, ఎస్.కె.పరుల్లి తదితరులు పాల్గొన్నారు.



## అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలి

### అందరికి వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్26,మేజర్ న్యూస్ (సూర్య): అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వైద్యాధికారుకు సూచించారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలో ఆసుపత్రిలో ప్రజలకి అవసమైన అన్ని వ్యాధులకి చికిత్స నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కోరారు.ఇందులో భాగంగా ఆసుపత్రిలోని మెయిల్ సర్జికల్ వర్డ్ రేడియాలజీ హమ్ క్యాజువాలిటీ డి ఈ ఐ సి డయాలసిస్ ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వార్డులలో వివిధ విభాగాలలోని అవుట్ పేషేంట్, ఇన్ పేషేంట్ వార్డులలో, ఆరోగ్య శ్రీ వార్డులలో ఎన్ని బెడ్స్ ఉన్నాయో అధికారులను అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆసుపత్రి అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అవసరాలకి అందుబాటులో అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల సిబ్బంది హాజరు క్రమశిక్షణ సమయపాలన పాటించాలని ఆస్పత్రి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వైద్యం అందించాలని, వర్షాబావ పరిస్థితులకు అనుగుణంగా కావాల్సిన అత్యవసర మందులు, వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావాల్సిన పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి వెంకట్ రాములు, ఆర్ఎంఓ డాక్టర్ బి జగదీశ్వర్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా

# ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలి

### పిల్లలందరూ మత్తుకు దూరంగా ఉండాలి

### మత్తు పదార్థాల వాడకం, క్రయవిక్రయాల సమాచారం

### అందించుటకు టోల్ ఫ్రీ నంబర్ - 14446 లో సంప్రదించాలి

### మత్తు పదార్థాల వాడకం, క్రయవిక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, జూన్ 26, మేజర్ న్యూస్: జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా, ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు.బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నెహ్రూ పార్క్ వద్ద గల కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీలు అంకిత్ కుమార్ శంఖ్వార్, భీం శర్మ, నర్సయ్యలు, డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 26 మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటున్న వేళ వాటిని అరికట్టడానికి ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైతే సమాజానికి చాలా ప్రమాదమని, ప్రధానంగా ఈ మాదక ద్రవ్యాలు మనిషి యొక్క ఆలోచనా పరిజ్ఞానం, ఆలోచించే విధానం తగ్గిపోతాయని, దీంతో వ్యక్తి యొక్క ఆలోచనా పరిపక్వతను, సామర్థ్యాన్ని హరించేస్తాయని పేర్కొన్నారు. అతిగా మొబైల్ ఫోన్ వాడకం కూడా విద్యార్థుల ఏకాగ్రతను నశింపజేస్తుందని, దేశంలో మొత్తం నాలుగు కోట్ల మంది ఈ మత్తుకు బానిస అయ్యారని తెలిపారు. మద్యపానం, ధూమపానం కూడా దీని కిందకు వస్తాయని, జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా ఇలాంటి బానిసత్వం నుంచి బయటకు రావాలని సూచించారు. ఇందుకోసం మనందరం సమిష్టిగా కృషి చేయాలని, ఎవరైనా ఈ మత్తు పదార్థాలను ఉపయోగించిన, క్రయవిక్రయాలు చేసినా తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దీనిపై సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు సత్కరిస్తామని తెలిపారు. మాదకద్రవ్యాల వాడకం అనేది చాలా తీవ్రమైన సమస్యని, ఇది ప్రస్తుత పరిస్థితుల్లో






గ్రామాలకు కూడా విస్తరించిందని, గ్రామీణ యువకులు ఈ మత్తు పదార్థాలకు బానిస అవ్వకూడదని, సినిమాల్లో చూపించిన విధంగా చెడును అనుకరించొద్దని, మంచిని మాత్రమే తెలుసుకోవాలని అన్నారు. మత్తుకు పిల్లలందరూ దూరంగా ఉండాలని కోరారు. అలాగే జిల్లాలో చాలా చోట్లలో ధూమపానం ఎక్కువగా ఉందని, దీని వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, పొగాకు క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ఇలాంటి చెడు అలవాట్లకు అందరూ దూరంగా ఉండాలని, దీనికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. అన్ని మండల కార్యాలయాల్లో, ప్రతి ఒక్క విద్యా సంస్థలో ఈ టోల్ ఫ్రీ నంబర్ - 14446 ను ప్రదర్శించాలని, దీనిపై విస్తృత స్థాయి ప్రచారం గావించి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరం ప్రతిజ్ఞ చేయాలని, జిల్లాలో మత్తు పదార్థాల నిషేధానికి కృషి చేయాలని, ప్రతి బడిలో వారంలో ఒకరోజు విద్యార్థుల బ్యాగ్ లను తనిఖీ చేయాలని, గుట్కా, గంజాయి, మద్యపానం, బెట్టింగ్, పేకాట ఇవన్నీ కూడా దీని కిందికి వస్తాయని, పిల్లల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లల్లో ఏమైనా మార్పు కనిపిస్తే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు.అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అదే విధంగా సెల్ఫీ పాయింట్, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిషేధానికి మిషన్ పరివర్తన కింద పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీలు, ఇతర అధికారులు ₹మిషన్ పరివర్తన కింద స్థానిక చౌరస్తా నుంచి నెహ్రూ పార్క్ వరకు మానవహారం ఏర్పాటు చేసి, కామాక్షి ఫంక్షన్ హాల్ కు అవగాహన ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ప్రభావతి, రిసోర్స్ పర్సన్ డా. సిద్ధా రెడ్డి, ఎఫ్ఆర్వో, కమ్యూనిటీ మొబిలైజర్, సీడీపీఓలు, ఎస్ఐలు, సీఐలు, సఖి సిబ్బంది, ఆశాలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలో అనుకూలంగా మాట్లాడలేదని ఇంటిపై దాడికి యత్నం

### కుటుంబ సభ్యులకు బెదిరింపులు

### డయల్ 100 కు ఫోన్ చేసిన బాధితుడు

### రాత్రి పోలీస్ స్టేషన్ కు తరలింపు


### ప్రెస్ స్టిక్కర్, పోలీస్ సైరన్ తో ఉన్న వాహనంతో హల్ చల్

### నగరంపల్లి సంఘటనపై ఎమ్మెల్యే గండ్ర సీరియస్

### పార్టీ నుండి బహిష్కరించాలని ఆదేశం?



గణపురం జూన్ 26 మేజర్ న్యూస్ సూర్య: పంచాయతీలో తమకు అనుకూలంగా మాట్లాడలేదని మంగళవారం రాత్రి మద్యం సేవించి ఐదుగురు వ్యక్తులు నగరంపల్లి గ్రామానికి చెందిన జెల్లా రవి ఇంటిపై దాడికి యత్నించారు. పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని నగరంపల్లి లో మంగళవారం మోరంచ వాగు నుండి వేసిన పైపులైనుకు సంబంధించి ఇరు వర్గాల మధ్య పంచాయతీ నిర్వహించారు ఈ పంచాయతీలో సదరు దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులది తప్పుకాగా జెల్ల రవి అదే విషయాన్ని వారితో చెప్పడంతో పంచాయతీ జరుగుతున్న క్రమంలోనే రవి పై దాడికి ప్రయత్నం చేశారు ఆ సమయంలో అక్కడున్న వారు అడ్డుకొని సర్ది చెప్పి పంపించారు. పంచాయతీ అనంతరం మంగళవారం రాత్రి ప్రెస్ స్టిక్కర్ తో ఉన్న వాహనంలో ఐదుగురు వ్యక్తులు జెల్లా రవి ఇంటికి వెళ్లి వీరంగం సృష్టించారు. ఇంటి ముందే మద్యం సేవిస్తూ రవి కోసం బాత్రూంలో ఇంటి పరిసరాల్లో వెతికారు దీంతో భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో గణపురం పోలీసులు జెల్లా రవిని రాత్రి పోలీస్ స్టేషన్ కు తరలించారు. నగరం పల్లికి పోలీసు వాహనం వచ్చి వెళ్లిన అనంతరం అర్ధరాత్రి మరోసారి రవి ఇంటికి వెళ్లి నాన వీరంగం సృష్టించి కుటుంబ సభ్యులను దుర్భాషలాడారు. జరిగిన సంఘటనపై బాధితుడు రవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా సదరు దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులు వాడుతున్న వాహనానికి ముందు ప్రెస్ స్టిక్కర్ తో పాటు పోలీస్ సైరన్ అద్దాలకు నల్లని స్టిక్కర్లు ఉపయోగిస్తున్నట్లు తెలిసింది. మేము అధికార పార్టీకి చెందిన వారమని మమ్మల్ని ఏమీ చేయలేరని దాడికి




ప్రయత్నించిన వ్యక్తులు బాహాటంగానే చెబుతున్నారు.

**సంఘటనపై ఎమ్మెల్యే సీరియస్ పార్టీ నుంచి బహిష్కరించాలని ఆదేశం**

మంగళవారం రాత్రి నగరంపల్లి లో జరిగిన సంఘటనపై తిరుపతి పర్యటనలో ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక నాయకుల నుండి సమాచారం తెలుసుకొని సదరు వ్యక్తులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం గతంలోనూ ఎమ్మెల్యే వారిని మందలించినట్లు తెలిసింది మరోసారి ఇలాంటి సంఘటనలు పునావృతం కాకుండా వారిపై బహిష్కరణ వేటు వేయమన్నట్లు వినికిడి. అదేవిధంగా దాడికి యత్నం చేసిన వ్యక్తులకు అనుకూలంగా కేసు రాజీ పడాలని బాధితుడు రవిని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది.